# *మహిళా సాధికారతకు మరో నిదర్శనం – మన జగనన్న పాల వెల్లువ పథకం*

## శ్వేత విప్లవాన్ని సృష్టిస్తున్న – పాల సహకార సంఘాలు:

చిన్న, సన్నకారు మరియు భూమిలేని రైతులకు పాడిపరిశ్రమ ప్రధాన ఆదాయ వనరు. ఏమైనప్పటికీ, పాడి పశువుల నిరంతర సంరక్షణ బాధ్యత అనాదిగా ఎక్కువగా గ్రామీణ మహిళలపై పడుతుంది. సాంప్రదాయకంగా పాల ఉత్పత్తిలో, ముఖ్యంగా పశువులకు దాణా మరియు పాల సేకరణలో మహిళలకు ముఖ్యమైన పాత్ర ఉంది. వారి రోజు వారి పనిలో ఎక్కువ భాగం గుర్తించబడనప్పటికీ, పాల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం ద్వారా ఆర్థిక స్వావలంబన మరియు గణనీయమైన గుర్తింపుకు కారణమవుతున్నారు.

మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడటంలో ***జగనన్న పాల వెల్లువ పథకం*** మన రాష్ట్రంలో సరికొత్త శ్వేత విప్లవానికి నాంది పలికింది అని చెప్పవచ్చు. మహిళా డెయిరీ సహకార సంఘాల (MDSS) ద్వారా పాల రంగంలో మునుపెన్నడు లేని విధంగా గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. పాడి పరిశ్రమ సహకార సంఘాల అభివృద్ధిలో ప్రత్యేకంగా మహిళలకు, వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న పాడిపరిశ్రమ పూర్తి స్థాయిలో విజయవంతమైతే మహిళలు సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దబడతారు అనుటలో అతి శయోక్తి లేదు.

మహిళాల డెయిరీ సహకార సంఘాల ఏర్పాటు ద్వారా మన రాష్ట్రం లో 2,344 గ్రామాలలో 2,33,985 మంది మహిళా పాడి రైతుల నుండి సగటుకు 1.10 లీటర్లు సేకరించడం జరుగుతుంది. పాల విక్రయాల నుండి పొందిన ఆదాయం మునుపెన్నడు లేని విధంగా లీటర్ గేదె పాలకు నికర అధిక లాభం రూ: 11/- నుండి రూ: 28/- నమోదు కబడింది, అలాగే లీటర్ ఆవు పాలకు గాను నికర అధిక లాభం రూ: 3/- నుండి రూ: 8/- గా నమోదు కాబడినది. ధరిమెల మహిళలు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేలా మార్పుకు నాంది పలుకులోంది.

- **YSR జిల్లాలో మహిళా పాల సహకార సంఘుల విజయ గాధలు:**

మహిళా ఆర్థిక స్వావలంబన కొరకు చేపట్టిన జగనన్న పాల వెల్లువ ప్రాజెక్ట్ లో భాగంగా వై. యస్. ఆర్. జిల్లా లోని పులివెందుల మండలములో గల అచ్చవెల్లి గ్రామము నందు అచ్చవెల్లి మహిళా డెయిరీ అసోసియోషన్ సెంటర్ ఏర్పాటు చేయబడినది. అచ్చవెల్లి మహిళా డెయిరీ

అసోసియోషన్ సెంటర్ నందు రొండు గ్రామములు అనగా, 1. అచ్చువెల్లి మరియు 2. ఉలిమెళ్ళ గ్రామములు అనుసంధానమైనవి. ఈ రొండు గ్రామముల నందు ది. 20-11-2020 వ తేదిన ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్ ద్వారా పాల సేకరణ ప్రారంభించి ప్రతి 10 రోజులకు పాల ధరను ఎటువంటి మద్యర్తిత్వ / ఏజెంట్ ప్రమేయం లేకుండా నేరుగా మహిళా పాడి రెత్తుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయడం జరుగుతుంది. అలాగే నెలకు ఓకే సారి, MDAC లకు లీటర్ పాల సేకరణకు గాను రూ: 1/- చెల్లించి, సొసైటీ అభయునతికి తోడ్పడుతూ వచ్చు లాభాల నుండి రైతులకు బోనస్ లభిస్తుంది.



*అచ్చ వెల్లి మహిళా అసోసియేషన్ సెంటర్ నందు పాలు పోయు చున్న మహిళా రైతులు*

2021-2022 సంవత్సరము కి గాను అచ్చువెల్లి మహిళా డెయిరీ అసోసియోషన్ సెంటర్ రోజుకు సగటున 440 లీటర్ల పాలను మహిళా పాడి రైతుల నుండి సేకరిస్తూ పాడి రైతుళుల ఐక్యమత్యానికి చిహ్నంగా నిలిచి ప్రగతి పథములో కొనసాగుచున్నది. డిస్ట్రిక్ట్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నుండి వర్కింగ్ కేపిటల్ లోను సదుపాయమును పాడి రైతులకు కల్పించుట వలన మిల్క్ కలెక్షన్ సెంటరు నందు పాలు పోస్తున్న రైతులు సంఘమునందు నాణ్యమైన దాణాను సరసమైన ధరలో పొందుతూ పాల ఉత్పత్తిని మరియు పాల నాణ్యతను గణనీయంగా పెంపొందించుకుంటున్నారు. సమావేశంలో సెక్రెటరీ & అసిస్టెంట్ సెక్రెటరీ వారు మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకి చోటివ్వకుండా పాల కేంద్రములను నిష్పక్షపాతముగా నిర్వహించడము వలన మహిళల పాడి రైతుల నమ్మకాన్ని చూరగొని అచ్చువెల్లి మహిళా డెయిరీ అసోసియోషన్ సెంటర్ ను విజయ పథములో నడిపించడము జరుగుచున్నదని తెలియజేసినారు.



*అచ్చ వెల్లి మహిళా అసోసియేషన్ సెంటర్ కు అనుబంద గ్రామము అయిన ఉలిమెల్ల మహిళా అసోసియేషన్ సెంటర్ నందు పాలు పోయు చున్న మహిళా రైతులు*

ది.20.11.2020 నుండి ది.15.09.2021 కాలానికిగాను అచ్చవెల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ 1,17,580.88 లీటర్ల పాలను 190 మంది మహిళా పాడి రైతుల నుండి సేకరించి ఉమ్మడి వై. యస్. ఆర్. కడప జిల్లాలో ప్రధమ స్థానం పొందడము వలన రాష్ట్రములోని మరో నాలుగు మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్లతో పాటు నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (కోపెరేషన్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) వారిచే రీజనల్ అవార్డ్స్ ఫర్ కోపరేటివ్ ఎక్సెలెన్స్ అవార్డునకు ఎంపిక కావడము గర్వించదగ్గ పరిణామము.



*అచ్చ వెల్లి మహిళా అసోసియేషన్ సెంటర్ ప్రమోటర్ శ్రీమతి యం. రాజేశ్వరి మరియు ఇతర సభ్యుల సమావేశము*

ది. 20.08.2022 నాటికి అచ్చవెల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ కి అనుబంధమైన రొండు గ్రామములలో నెలకొల్పబడిన జగనన్న పాల వెల్లువ మిల్క్ కలెక్షన్ సెంటర్ల నందు 234 మంది, మహిళలు పాడి పశువులని కలిగియున్నారు. ఈ 234 మంది మహిళా పాడి రైతులు పేర్లను జగనన్న పాల వెల్లువ మిల్క్ కలెక్షన్ సెంటర్ల నందు నమోదు చేయగా 217 మంది నిత్యం పాలు పోయుచున్నారు. సంఘం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం 2,80,918 లీటర్ల పాలను పోసినారు, ఇందుకుగాను రూ.1,56,18,730.50 పాల బిల్లును 217 మంది రైతుల బ్యాంక్ ఎకౌంటు ఖాతాలకు నేరుగా బిల్లులను జమ చేయడం జరిగినది. అచ్చవెల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ కు హ్యాండ్లింగ్ చార్జెస్ క్రింద రూ. 2,81,979/- లు మరియు శాంపిల్ మిల్క్ అమౌంట్ క్రింద రూ.4,562.12 లు చెల్లించబడినది.



*అచ్చ వెల్లి మహిళా అసోసియేషన్ సెంటర్ కు అనుబంద గ్రామమము అయిన ఉలిమెళ్ల మహిళా అసోసియేషన్ సెంటర్ నందు పాలు సేకరించు చున్న అసిస్టెంట్ సెక్రటరీ శ్రీమతి కె. శివ గంగా దేవి*

2020– 2021 సంవత్సరమునకుగాను అచ్చవెల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ నందు సంవత్యర కాలంలో 180 రోలులు తగ్గకుండా పాలు పోసిన పాడి రైతులకు లిటరుకు రూ. 0.50 చొప్పున మొత్తము రూ.52,322/- లు బోనస్ రూపములో చెల్లించబడినది.



*అచ్చ వెల్లి మహిళా అసోసియేషన్ సెంటర్  నందు పాలు సేకరించు చున్న  సెక్రటరీ శ్రీమతి టి. వీరలక్ష్మి*

ది.25-08-2022 న నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (కోపెరేషన్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం) వారిచే రీజినల్ అవార్డ్స్ ఫర్ కోపరేటివ్ ఎక్సెలెన్స్ అండ్ మెరిట్ – 2021 స్వీకరనోత్సవ కార్యక్రమునకు అచ్చవెల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ యొక్క ప్రతినిధులుగా శ్రీమతి టి. వీరలక్ష్మి, సెక్రటరీ,  మరియు శ్రీమతి కె. శివ గంగ దేవి, అసిస్టెంట్ సెక్రటరీలు ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, ప్రధాన కార్యాలయము, మంగళగిరి నందు హాజరై గౌరవనీయులు  శ్రీ బాబు ఎ., ఐ.ఎ.ఎస్., మేనేజింగ్ డైరెక్టర్ వారు, శ్రీమతి యం. ఝాన్సిరాణి, చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ సహకార బ్యాంక్, విజయవాడ గారు మరియు శ్రీ వంశీ కృష్ణ దుబాసి, రీజినల్ డైరెక్టర్, ఎన్.సి.డి.సి, హైదరాబాద్ వారి చేతుల మీదుగా సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సెలెన్స్ , మోమెంటో మరియు రెవార్డు రూ.25,000/- ల చెక్ లను స్వీకరించడం జరిగినది.

ప్రస్తుతము  వైయస్ఆర్ జిల్లాలో 127 మిల్క్ కలెక్షన్ సెంటర్స్ సగటున ప్రతి రోజు 10,117 లీటర్ల పాలను 2,968 మహిళా పాడి రైతుల నుండి సేకరించుచున్నవి. జగనన్న పాల వెల్లువ ప్రాజెక్ట్ ప్రారంభమైన మొదటి సంవత్సరములోనే అచ్చవెల్లి మహిళా డెయిరీ అసోసియేషన్ సెంటర్ మంచి పనితీరును కనబరచి మహిళా పాడి రైతుల నుండి అధిక మొత్తములో పాలను సేకరించి నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (మినిస్ట్రీ ఆఫ్ కోపరేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) వారి రీజినల్ అవార్డ్స ఫర్ కోపరేటివ్ ఎక్సెలెన్స్ అండ్ అవార్డు పొందడము గర్వించదగిన విషయము.




*గౌరవనీయులు శ్రీ బాబు ఎ., ఐ.ఎ.ఎస్., మేనేజింగ్ డైరెక్టర్ వారు, శ్రీమతి యం. ఝాన్సిరాణి, చైర్మన్, ఆంధ్ర ప్రదేశ్ సహకార బ్యాంక్, విజయవాడ గారు మరియు శ్రీ వంశీ కృష్ణ దుబాసి, రీజినల్ డైరెక్టర్, ఎన్.సి.డి.సి, హైదరాబాద్ వారి చేతుల మీదుగా సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సెలెన్స్, మోమెంటో మరియు రివార్డు రూ.25,000/- ల చెక్ లను స్వీకరించు చున్న అచ్చ వెల్లి* ***సెక్రటరీ శ్రీమతి టి. వీరలక్ష్మి మరియు అనుబంధ గ్రామము అయిన ఉలి మెల్ల అసిస్టెంట్ సెక్రటరీ శ్రీమతి కె. శివ గంగా దేవి***





***యన్.సి.డి.సి వారు ఇచ్చిన ఎక్సెలెన్స్ – 2021 అవార్డు మరియు మోమెంటో తో సంబరాలు జరుపుకున్న అచ్చ వెల్లి మహిళా డైరీ అసోసియేషన్ సంఘ సభ్యులు.***